

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 360 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 26, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# పథకం ప్రకారమే.. పంచాయతీ ఎన్నికలు!








2

- "పథకం" ప్రకారమే "పంచాయతీ" ఎన్నికలు
- రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన ఎన్నికల నియమాలు
- కోటి మంది మహిళలకు చీరలు పంచి ఎన్నికలకు పోతున్నారు
- పట్టణాభివృద్ధికి దిక్కులేదు గ్రామ అభివృద్ధి పరిస్థితి ఏందో...
- జీఓ నెంబర్ 9 రద్దయిందా అమల్లో ఉందా
- 46 జీఓ దేనికోసం తెచ్చినట్టు?
- హైకోర్టులో కేస్ పెండింగ్ ఉండగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం ఏంది
- ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందా!
- తుది తీర్పు వెలువడక ముందే బీసీల రిజర్వేషన్లను ఎందుకు కుదించారు
- బీసీలను, వికలాంగులను పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం
- ఏం చేసైనా గెలవాలనేదే టార్గెట్‌గా మారనుందా : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణలో ఉన్నప్పటికీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం వెనుక పూర్తిగా రాజకీయ కోణం దాగి ఉందని, దానిలోని బలమైన అంశాలను డాక్టర్ బరిగెల శివ లేవనెత్తారు. ఒకవైపు న్యాయస్థానాల తుది తీర్పులు వెలువడక ముందే గ్రూప్ 1 ఉద్యోగాల ఉత్తర్వులను మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున తప్పిదాలకు పాల్పడిందని యావత్ తెలంగాణ నిరుద్యోగ యువత ఊహించని నిందలు వేసినప్పటికీ వాటన్నింటినీ పట్టించుకోకుండా ప్రభుత్వం అధికారాన్ని ఉపయోగించి తన పని తాను సాఫీగా చేసుకుంటూ పోయిందన్నారు. సరిగ్గా అదే తరహాలో 42 శాతం బీసీల రిజర్వేషన్లను అమలుపరుస్తూ అసెంబ్లీలో క్యాబినెట్ ఆమోదించిన నిర్ణయానికి విరుద్ధంగా కేవలం ఒక్క సాధారణమైన వ్యక్తి కోర్టును ఆశ్రయించాడని, దానికి కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానంలో తీసుకున్న నిర్ణయాన్ని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పొందుపరుస్తూ కోర్టునకు సమాధానం ఇచ్చిందన్నారు. కోర్టు తుది తీర్పు వెలువడక ముందే అట్టహాసంగా పంచాయతీ ఎన్నికలకు తేదీలు ప్రకటించుకోవడం, ఎన్నికలకు వెళ్లడం ఏంటంటూ సూటిగా నిలదీశారు. భూసాని వెంకటేశ్వర్లు కమిటీ నివేదిక అసెంబ్లీలో క్యాబినెట్ ఆమోదం తెలిపిన నిర్ణయం కన్నా పెద్దదా అంటూ సూటిగా అడిగారు. అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించిన ప్రభుత్వ అధికారులు దాన్ని కాదంటూ లోలోపల రహస్యమైన కమిటీ వేసుకొని

- మిగతా 2లో..




## రాజ్యాధికారాలను నిలబెడుతున్నా రాజ్యాంగం

నేడు భారత రాజ్యాంగ దినోత్సవం

పాలకుల చేతుల్లో చిక్కి ప్రమాదాన్ని చవిచూస్తున్న భారత రాజ్యాంగం.

రాజ్యాంగ నిర్మాణం ఒక ప్రపంచ చరిత్ర.

రాజ్యాంగం బ్రతికుంటేనే భారతదేశానికి రక్షణ.

భారత రాజ్యాంగ హక్కులను నీరు కార్చే కుట్రలను పండిస్తున్న ప్రభుత్వాలు.



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగ రక్షణ కోసం ఐక్య ఉద్యమాలు జరగాలి : డాక్టర్ బరిగెల శివ

3

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

### ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం

2

డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. - హైదరాబాద్,నవంబర్25(జై భీమ్






## ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

### మార్కాపురం, మదనపల్లె, పోలవరం ఏర్పాటు

### కేబినేట్ సబ్ కమిటీ ప్రతిపాదనలకు సిఎం అంగీకారం

2




## జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం

మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం

కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం

ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు

పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం

తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

**ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం**
**మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం**
**కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం**
**ఎన్టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు**
**పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం**
**తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు**

**హైదరాబాద్,నవంబర్25(జై భీమ్ న్యూస్):**

జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# రాయలసీమలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

**రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు**
**అధికారులతో సమీక్షలో చంద్రబాబు నిర్ణయం**

**అమరావతి,నవంబర్25(జై భీమ్ న్యూస్):**

ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌తో చేయూతను ఇచ్చే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళిక అమలుపై మంత్రులు, అధికారులతో సీఎం సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ది కలిగేలా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. డ్రిప్, సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టింది. మారుతున్న ఆహారపు అలవాట్లు, డిమాండ్ ఉన్న పంటల సాగు, టెక్నాలజీ వాడకం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని హార్టికల్చర్ పంటలకు ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# "పథకం" ప్రకారమే "పంచాయతీ" ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

కేవలం మూడు రోజుల వ్యవధిలోనే నివేదికను సిద్ధపరుస్తూ నివేదికను అంగీకరిస్తూ ఎన్నికలకు పోవాలని నిర్ణయించడం, తదుపరి తక్షణమే తేదీలను ప్రకటించడం చూడడానికే విడ్డూరంగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లకు విరుద్ధంగా ప్రస్తుతం జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రభుత్వం అమలుపరుచాలనుకుంటున్న అన్ రిజర్వ్, ఈడబ్ల్యూఎస్ కోటాలలోని రిజర్వేషన్లను వెంకటేశ్వర్లు కమిటీ ఎంత శాతం సూచించి నిర్ధారించిందో ఎందుకు బయట పెట్టడం లేదంటూ ప్రశ్నించారు. బీహార్ ఎన్నికల మాదిరిగానే కోటి మంది ప్రజలకు 10,000 చొప్పున పంచి ఎన్నికలకు పోయిన విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలకు చీరలు పంచి ఎన్నికలకు వెళుతుందని, దీన్నిబట్టి చూస్తే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిని అనుకరిస్తుందో తెలంగాణ ప్రజలు, తెలంగాణ మేధావులు, తెలంగాణ నిరుద్యోగులు ఆలోచించాలన్నారు. ఒక రకంగా చెప్పాలంటే కోర్టు కేసులను పట్టించుకోకుండా మధ్యస్థంగా ఎన్నికలకు పోవడం జాతీయ ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని అన్నారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల నిర్వహించుకునే అధికారం హక్కులు ఉన్నాయని భావిస్తున్నప్పుడు అసెంబ్లీలో తీర్మానించిన క్యాబినెట్ ఆమోదాన్ని విస్మరించడం అధికార దుర్వినియోగం కాదా అంటూ నిలదీశారు. ఏం చేసైనా ఎన్నికల్లోనికి వెళ్లి గెలవాలనుకోవడం రాష్ట్ర ప్రభుత్వం మరోమారు గెలుపును టార్గెట్‌గా పెట్టుకున్నట్లుగా కనిపిస్తుందన్నారు. బీసీలను వికలాంగులను పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం ఏం సాధించడం కోసం పంచాయతీ ఎన్నికలను పెడుతుందో, ఎవరి లబ్ధి కొరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుందో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సింది ఉందన్నారు. రెండేళ్లలో గ్రామాభివృద్ధి ఏం జరిగిందో, గ్రామస్థాయి పాలన ఎవరు నిర్వహించారో రాష్ట్ర ప్రభుత్వం జవాబుదారీతనాన్ని ప్రదర్శించి ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. న్యాయస్థానాలను ఆశ్రయింపజేసి ఎన్నికలకు పోవడం అధికార పార్టీ గొప్పతనంలా భావిస్తుందన్నారు. రిజర్వేషన్లను లాక్కుంటున్నట్లుగా అధికార బలం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. సుమారుగా 60 శాతం దాటుతున్న బీసీల రిజర్వేషన్ల హక్కుల ఆత్మగౌరవం గెలుస్తుందా ఓడిపోతుందా వేచి చూడాలన్నారు. బీసీల హక్కుల రక్షణ కోసం అన్ని పార్టీలు, అన్ని ఉద్యమ సంఘాలు, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాల పట్ల రాష్ట్ర ప్రజల అభిమానంతో పని లేదా అంటూ సూటిగా అడిగారు. తెలంగాణలో జరగబోతున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు మేలుకుంటారా ఓట్ల పైసలకు అమ్ముడుపోతారా వేచి చూడాలన్నారు. ఆత్మగౌరవంకన్నా ఓట్ల పైసలే ముఖ్యమనుకుంటే అంతకన్నా దుర్బలమైన పరిస్థితి ఇంకా ఏం ఉండదన్నారు. నవంబర్ 21న నివేదికను సిద్ధపరిచి 22న నివేదికను అంగీకరించి 23న ఎన్నికలకు పోవాలని నిర్ణయించడం పూర్తిగా ప్రభుత్వ సమర్ధత నిర్ణయాలకు నిదర్శనంగా భావించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉందన్నారు. ప్రభుత్వ ఉన్నత శాఖలలో పనిచేస్తున్న అధికారులు కేవలం పంచాయతీ ఎన్నికల కోసం న్యాయస్థానాలను, అధికార కార్యాలయాలను, ఎన్నికల కార్యాలయాలను పూర్తిగా తప్పు పట్టిస్తుండడం విచారకరమన్నారు. రాజ్యాంగ హక్కులను బాధ్యతగా పాటించాల్సిన ప్రభుత్వాలే ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలను ప్రజలపై బలవంతంగా రుద్దాలనుకోవడం ఎంతటి విచారకరమో ప్రభుత్వానికే తెలియాలన్నారు. పాత పద్ధతిలో ఎన్నికల నిర్వహించుకోవడానికి అసెంబ్లీ సమావేశాల్లో క్యాబినెట్ ఆమోదించిన నిర్ణయం ఏమైపోయిందన్నారు. ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్తారా వెనక్కి నెట్టేస్తారా అంటూ అవహేళన చేశారు.



**ఎన్నికల నియమాల వివరాలు..**

రాష్ట్రంలో పంచాయతీ రాజ్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. దానికి ముందుగానే, ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వచ్చింది. దీంతో ప్రభుత్వ కార్యక్రమాలు, కొత్త సంక్షేమ పథకాలు, ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, నిధుల విడుదల వంటి చర్యలు తాత్కాలికంగా నిలుపుదల కానున్నాయి. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులందరూ ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ప్రజల డబ్బుతో ప్రకటనలు, కొత్త హామీలు, రాజకీయ ప్రచారానికి ప్రభుత్వ వనరుల వినియోగం పూర్తిగా నిషేధం. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. పంచాయతీ స్థాయిలో పోటీ రాజకీయంగా కాకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని అధికారులు సూచిస్తున్నారు.

**మోగిన ఎన్నికల నగారా..**

**పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం..!!**

మూడు విడతల్లో ఎన్నికలు డిసెంబర్ 11వ తేదీన తొలి విడత, డిసెంబర్ 14వ తేదీన రెండో విడత, డిసెంబర్ 17వ తేదీన మూడో విడత ఎన్నికలు నిర్వహిస్తామని నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల సంఘం కమిషనర్ మొదటి ఫేజ్ నామినేషన్ నవంబర్ 27వ తేదీ నుండి, రెండవ ఫేజ్ నామినేషన్ నవంబర్ 30వ తేదీ నుండి, మూడవ విడత నామినేషన్ డిసెంబర్ 3వ తేదీ నుండి మొదలవుతుంది.

# ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

**మార్కాపురం, మదనపల్లె, పోలవరం ఏర్పాటు**
**కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదనలకు సిఎం అంగీకారం**



**అమరావతి,నవంబర్25(జై భీమ్ న్యూస్):**

ఎపిలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా ఈ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా మూడు జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముందు నుంచి చెబుతున్నట్టుగా మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు అంగీకరించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన అనంతరం మార్పులు చేర్పులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా.. ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఓకే చెప్పారు. ఇక కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

**ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం**

**హైదరాబాద్,నవంబర్25(జై భీమ్ న్యూస్):**


డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

# హుస్నాబాద్ నియోజకవర్గానికి 5.66 కోట్ల వడ్డీలేని రుణాలు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

మహిళల ఆర్థిక సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళా ఉన్నతి%-%తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు మొత్తం 304 కోట్ల రూపాయలు విడుదల చేశారు. మంగళవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాల 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్లు 66 లక్షలు 16 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. మండలాలవారీగా పంపిణి హుస్నాబాద్ - 445 సంఘాలకు 46 లక్షలు, అక్కన్నపేట - 754 సంఘాలకు 85 లక్షలు, కోహెడ - 964 సంఘాలకు 1 కోటి 18 లక్షలు, చిగురుమామిడి - 821 సంఘాలకు 86 లక్షలు, సైదాపూర్ - 703 సంఘాలకు 86 లక్షలు, ఎల్కతుర్తి - 775 సంఘాలకు 74.42 లక్షలు, భీమదేవరపల్లి - 867 సంఘాలకు 85 లక్షలు 16 వేల రూపాయలు. ఈ రుణాల మంజూరు పట్ల మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ పథకం పెద్దదైన మద్దతు ఇస్తోందని పేర్కొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ౦ మహిళా సంఘాలకు ప్రభుత్వం మొత్తం 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలుగా అందించింది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాలకు 5.66 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశాం. రాష్ట్రంలో మహిళలకు లోన్లు ఇవ్వడంలో బ్యాంకులే ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందిబీ వడ్డీని పూర్తిగా ప్రభుత్వం భరిస్తుంది. 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళ సంఘాల్లో చేరి ఆర్థికంగా ఎదగాలి. ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డల అభివృద్ధికి అండగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో డీఆర్డీవోలు జయదేవ్ ఆర్యా, శ్రీధర్, అదనపు డీఆర్డీవోలు రవి కుమార్, వెంకటేష్, అలాగే ఎంఎస్వోబీలు పాల్గొన్నారు.



# భద్రకాళి ఆలయంలో రీల్స్ మోజు పెరుగుదలపై భక్తుల్లో ఆందోళన

**పుణ్యక్షేత్రం పవిత్రతకు భంగరౌ**
**ఆలయంలోనే వీడియో షూట్లు, స్టైల్ పోజులపై విమర్శలు**

**వరంగల్, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా, చారిత్రక సంపదగా నిలిచిన భద్రకాళి దేవాలయం ఇటీవలి కాలంలో సోషల్ మీడియా కేంద్రంగా మారిపోతున్నది. అమ్మవారి దర్శనానికి వచ్చే కొందరు యువత, యువకులు భక్తి కంటే రీల్స్, ఫోటోషూట్లలో ఎక్కువగా మునిగిపోవడం భక్తుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది.

**ప్రదక్షిణ మార్గం రీల్స్ స్టూడియోగా..**


దేవాలయంలోకి వచ్చిన కొందరు సందర్శకులు ు ప్రదక్షిణ చేస్తూనే మొబైల్ కెమెరా ముందు నటన చేయడం, రీల్స్ కోసం ప్రత్యేకంగా పోజులు ఇవ్వడం, గోప్రో స్టిక్స్, గింబల్స్‌తో వీడియోలు తీసుకోవడం, ప్రదక్షిణల సంఖ్య రాసిన కాగితాలు పట్టుకుని రికార్డింగ్ చేయడం మొదలైన చర్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని భక్తులు చెబుతున్నారు. "ఇది పుణ్యక్షేత్రం సినిమా సెట్ కాదు. రెండు ఫోటోలు పడితే ఎవ్వరూ అభ్యంతరం చెప్పరు. కానీ ఇప్పుడు ఆలయం రీల్స్ మైదానమైపోయింది" అని ఒక భక్తుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఫోటోషూట్ స్థలం కాదు.. ఇది దేవాలయం : మహిళా భక్తుల స్పందన**

గర్భగుడి సమీపంలో కూడా రీల్స్ చేయడం చాలా మంది భక్తులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ఒక మహిళా భక్తురాలు మాట్లాడుతూ, "అమ్మవారి ముందే స్టైల్‌గా రీల్స్ చేస్తూ ప్రవర్తించడం చూస్తుంటే బాధగా ఉంది. ఇక్కడ మనసు ప్రశాంతంగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ వాతావరణమే కలుషితమవుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు నిరంతరం రాకపోకలు ఉండే సమయంలో రీల్స్ కోసం ప్రత్యేకంగా నిలబడి మార్గాన్ని బ్లాక్ చేయడం కూడా అసౌకర్యానికి కారణమవుతున్నదని వారు పేర్కొన్నారు. వీఐపీ దర్శనాలపై భక్తుల అసంతృప్తి – దేవాలయంలో వీఐపీ దర్శనం వ్యవస్థపై కూడా భక్తుల్లో అసంతృప్తి నెలకొంది. ఎవరికి కావాలంటే వారికి వీఐపీ ప్రవేశం ఇచ్చి ముందుగా పంపడం చూసి భక్తులు ఆశ్చర్యపోతున్నారు.

**ఆలయ పవిత్రత కోసం అధికారులు ముందుకు రావాలి : భక్తుల డిమాండ్**

రీల్స్ కల్చర్ నియంత్రణ కోసం భక్తులు కోరుతున్న కీలక సూచనలు – ఆలయ ప్రాంగణంలో వీడియో షూట్లు, రీల్స్‌పై స్పష్టమైన నిషేధం, 'ఫోటోగ్రఫీ, రీల్స్ నిషేధం' బోర్డులు ఏర్పాటు, భద్రతా సిబ్బందికి కఠిన మార్గదర్శకాలు, భక్తులకు అవగాహన కార్యక్రమాలు, వీఐపీ దర్శన వ్యవస్థలో సంస్కరణలు, దేవాలయ పవిత్రతను కాపాడే ప్రత్యేక చర్యలు. పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమైంది. ఇది అధికారుల బాధ్యత. ఆలయాల్లో సోషల్ మీడియా ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇవ్వకుండా నియంత్రణ చర్యలు అవసరమని భక్తులు స్పష్టం చేస్తున్నారు.




# రాజ్యాధికారాలను నిలబెడుతున్నా రాజ్యాంగం

**లినేడు భారత రాజ్యాంగ దినోత్సవం**
**పాలకుల చేతుల్లో చిక్కి ప్రమాదాన్ని చవిచూస్తున్న భారత రాజ్యాంగం.**
**రాజ్యాంగ నిర్మాణం ఒక ప్రపంచ చరిత్ర.**
**రాజ్యాంగం బ్రతికుంటేనే భారతదేశానికి రక్షణ.**
**భారత రాజ్యాంగ హక్కులను నీరు కార్చే కుట్రలను పండిస్తున్న ప్రభుత్వాలు.**
**దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగ రక్షణ కోసం ఐక్య ఉద్యమాలు జరగాలి.**
**డాక్టర్ బరిగెల శివ**

**హైద్రాబాద్ జై భీమ్ డెస్క్**

ప్రపంచ దేశాలలో భారతదేశానికి ప్రత్యేకమైన గుర్తింపు రావడం ముమ్మాటికి భారత రాజ్యాంగం పుణ్యమైనని డాక్టర్ బరిగెల శివ గర్వంగా చెప్పారు. చట్టాలకు న్యాయస్థానాలకు పౌరహక్కులకు ప్రజాస్వామ్య హక్కులకు ప్రజల హక్కులకు కార్మిక వ్యవసాయ హక్కులకు పరిశ్రమల హక్కులకు ప్రభుత్వాల పరిపాలనలకు కట్టుదిట్టమైన ప్రణాళికాలను రూపొందించిన గ్రంథముగా భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలే కాకుండా ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు. దేశంలో ఆయా పార్టీల ప్రభుత్వాలు అధికారంలోనికి వస్తున్న సందర్భంలో పరిపాలనల దృష్ట్యా ప్రభుత్వాలలోని పాలనలకు అనుగుణంగా రాజ్యాంగంలోని చట్టాలను సవరించుకుంటూ చట్టబద్ధతను తీసుకొస్తున్నారన్నారు. ప్రధానంగా భారత దేశ ముఖచిత్రాన్ని నిర్మించిన భారత రాజ్యాంగంపై దిన దినానికి కుట్రలు పెరిగిపోతున్నాయని ఎంతో మనోవేదన చెందుతున్నారు.




దేశ రక్షణకు రక్షణ కవచంలా నిలిచిన భారత రాజ్యాంగాన్ని విడమరుస్తున్న ప్రభుత్వాలు దేశ ప్రజల బాగోగులను భారతదేశ పరిపాలనను అదొగతి పట్టించడం కోసమే భారత రాజ్యాంగాల విలువలకు కట్టుబడి ఉండలేకపోతున్నారన్నారు. భారత రాజ్యాంగంలోని భాగమైన జాతీయ ఎన్నికల కమిషన్ ఉన్నప్పటికీ దారి తప్పడానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగాన్ని గౌరవించుకోలేకపోవడమే అన్నారు. నేడు దేశంలో జరుగుతున్న పరిస్థితుల పరిణామాలను బట్టి దేశానికి రక్షణ కావాలంటే భారత రాజ్యాంగం లోని చట్టాలను అనుసరించడం వల్ల మాత్రమే సాధ్యమవుతుందన్నారు. న్యాయస్థానాలను కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉంచుతూ దేశాన్ని రక్షించుకోవడానికి ప్రత్యేకమైన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగాన్ని దేశంలోని న్యాయస్థానాలు ఎంతో విలువనిస్తూ గౌరవించుకుంటున్నాయన్నారు. దేశవ్యాప్తంగా న్యాయస్థానాలు రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ ఉండటం వల్లనే ప్రభుత్వాలకు ఆ మాత్రం కాస్తయినా భయం ఉంటుందన్నారు. న్యాయస్థానాలపై ప్రభుత్వాలు పెత్తనం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినప్పుడు క్యాబినెట్ అనే అంశాలను ముందుకు తీసుకొస్తూ న్యాయస్థానాలపై ఒత్తిడితో కూడిన పెత్తనం చేయడానికి చాలాచోట్ల ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా చట్టాలు మారడం అవి ప్రభుత్వాలకు అనుగుణంగా ఉండడం భారత రాజ్యాంగంపై ఏమాత్రం ప్రభావం చూపించలేవన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం అనగానే దేశ పాలకులకు రాష్ట్రాల్లోని ప్రతి ప్రభుత్వ పాలకులకు రాజ్యాంగంపై ఎక్కడలేని విశ్వాసపూరితమైన నమ్మకాన్ని కనపడుతున్నట్లుగా గౌరవాన్ని ప్రదర్శిస్తున్నట్లు ఉపన్యాసాలు ఇస్తుండడంతో పాటు భారత రాజ్యాంగాన్ని కాపాడుతున్నామనే సాంకేతాలను బలపరుస్తున్నట్లుగా మాట్లాడుతుండడం దేశవ్యాప్తంగా జరుగుతున్నప్పటికీ లోలోపల మాత్రం రాజ్యాంగాన్ని నిర్మూలించాలనే విధ్వంసకరమైన కుట్రలు సాగుతున్నాయన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్పతనాన్ని కీర్తిని ప్రకటిస్తూ ఉండగా, భారతదేశ పాలకులు మాత్రం రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండకుండా వ్యక్తిగత ప్రణాళికలతో రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా నడుస్తున్నారని అది భారతదేశ ఉనికికి చాలా ప్రమాదం అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం దేశంలో అన్ని ప్రధాన పార్టీలతో పాటు మేధావులు ఉద్యమకారులు ప్రజాస్వామ్యవాదులు రాజ్యాంగ పరిరక్షణ వాదులు ఐక్యంగా ఉద్యమిస్తూ దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. చిన్న పెద్ద అనే భేదం లేకుండా దేశంలో రూపొందించబడిన ప్రతి రాజకీయ పార్టీ భారతదేశం మూలాల రక్షణ కోసం కట్టుబడి ఉండాలని గంటపదంగా చెప్పారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఎన్నుకోవాల్సిన అభ్యర్థి లక్షణాలు..

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

1. రానున్న అయిదేళ్లు గ్రామంలోనే నివసించే అభ్యర్థిని ఎంచుకోండి.
2. కులబలం, ధనబలం ఆధారంగా ముందుకు వచ్చే వారిని పక్కన పెట్టండి.
3. పార్టీ తరపున వచ్చినా, వ్యక్తిగత గుణగణాలు ఉన్న వారినే పరిశీలించండి.
4. బయట మిక్కిలి సూటిగా కనిపించి, లోపల వేరే ఆలోచనలతో ఉండే వారిని దూరంగా ఉంచండి.
5. ప్రజా సమస్యలు పక్కనపెట్టి పార్టీ నాయకులకు గులాంగిరి చేసే వారికి మనస్సులో స్థానం ఇవ్వరాదు.
6. మొహమాటంతో నిర్ణయాలు తీసుకోలేని వారిని దూరంగా పెట్టండి.
7. గ్రామ–మండల–రెవెన్యూ జిల్లా అధికారులతో సఖ్యత ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వండి.
8. పంచాయతీ వ్యవహారాల్లో నిజాయితీ కలిగిన వారిని గుర్తించండి.
9. పార్టీలకు అతీతంగా MLA, MP, MLC గ్రాంట్లు తెచ్చే సామర్థ్యం ఉన్న వారిని ఎంచుకోండి.
10. పంచాయతీ నిధులే కాకుండా కోసరుకు ఆశపడే వారిని దూరం పెట్టండి.
11. కోటరీలు, వ్యక్తిగత గుంపులు లేని, ప్రజల మధ్య ఉండే వ్యక్తిని ప్రోత్సహించండి.
12. ప్రభుత్వ పథకాలలో ఏమి ఆశించకుండా అర్హులను గుర్తించే వ్యక్తిని ఎన్నుకోండి.
13. ప్రజాసేవను పెట్టుబడి–లాభం లా చూసే వ్యాపారవేత్త అభ్యర్థులను ఓడించండి.
14. గ్రామ ప్రయోజనాలను తాకట్టు పెట్టి సొంత లాభం చూసే లక్షణాలు ఉన్నవారిని దూరంగా ఉంచండి.
15. ప్రజల మాటలు వినే ఓపిక, సహనం, వివరించే గుణం ఉన్నవారే నాయకులు.
16. సెంటిమెంట్లు రెచ్చగొట్టి, పాత కక్షలు గుర్తు చేసేవారిని లెక్కకోకండి.
17. ఎన్నికల ముందు వినమ్రంగా, గెలిచాక "నా మాటే శాసనం" అనేవారి పేరే లెక్కలోకి తీసుకోకండి.
18. "మీకు నేనున్నాను" అని భరోసా ఇచ్చే వారిని ఎంచుకోండిబీ "నా వెనుక వాళ్లు ఉన్నారు" అని విర్రవీగేవారిని అస్సలు తీసుకోకండి.
19. ప్రభుత్వ నియమావళి కారణంగా సమస్యలు వచ్చినా, అధికారులతో మాట్లాడి పరిష్కరించే వ్యక్తిని గుర్తించండి.
20. గ్రామ అభివృద్ధి కోసం నిత్యం ప్రణాళికలు చేసే, దూరదృష్టి కలిగిన వ్యక్తిని ఎంచుకోండి.
21. అధికారులతో పనులు పక్కాగా జరిపించే సామర్థ్యం ఉన్నవారు కావాలి.
22. అవసరమైతే నిలదీసే ధైర్యం, నిబద్ధత ఉన్న నాయకులే ప్రజలకు ఉపయోగపడతారు.
23. డబ్బు, మద్యం, పార్టీ బానిసలుగా ఉన్నవారిని గుర్తించి, గ్రామ అభివృద్ధి కోసం అవగాహన కల్పించండి.
24. స్థానిక ఓటుగా ఉండి గ్రామాభివృద్ధికి పాటుపడని వారిని గుర్తించి, సరైన దిశలో మార్చండి.



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# కమలాపూర్ ఎస్సై దిలీప్ బదిలీ

**సిబ్బంది, ప్రజల నుంచి హృదయపూర్వక అభినందనలు**



**హనుమకొండ జిల్లా, కమలాపూర్ – నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

కమలాపూర్ సెక్షన్–1లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారి దిలీప్ బదిలీపై స్థానిక సిబ్బంది, ప్రజలు విశేషంగా స్పందించారు. ఇటీవల వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఆయనను ఇతరచోటికి బదిలీ చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఎస్సై దిలీప్ తన పదవీకాలమంతా ప్రజలతో అనుబంధం పెంచుకుని, కమలాపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేశారు. చిన్నా–పెద్దా కేసుల దర్యాప్తులో స్పష్టత, చట్టం – సమాధానంపై అప్రమత్తత, ప్రజలకు ఎప్పుడూ అండగా నిలిచే విధానం ఆయన ప్రత్యేకతగా స్థానికులు తెలిపారు. బదిలీ సమాచారం తెలిసిన వెంటనే మండల ప్రజలు, గ్రామస్తులు, సంఘ ప్రతినిధులు ఎస్సై దిలీప్‌ను కలిసి అభినందనలు తెలుపుతూ ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించే, అందుబాటులో ఉండే అధికారిగా ఆయన పేరు నిలిచిపోయిందని పలువురు పేర్కొన్నారు. సహచర పోలీసు సిబ్బంది కూడా ఒక చిన్న సమావేశం ఏర్పాటు చేసి దిలీప్ సేవలను ప్రశంసించారు. విధుల్లో నిబద్ధత, క్రమశిక్షణ, సహచరులతో సమన్వయం వంటి అంశాలు ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయని సహచరులు అభిప్రాయపడ్డారు. బదిలీ అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టబోయే ప్రాంతంలో కూడా ప్రజా సేవలో అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ప్రజలు, పోలీస్ సిబ్బంది కలిసి ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.

# ముదిరాజ్ సేవా సమితి నుంచి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**

రాయపర్తి మండలానికి చెందిన బండారి రాజు–బండారి రామ దంపతుల కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. దివ్యాంగుడైన రాజు మత్స్యకార వృత్తితో జీవనం సాగిస్తూ, పిల్లల చదువు కోసం హైదరాబాద్‌కు వెళ్లి సోడా బండి నడుపుతున్నాడు. ఇంట్లో పాచి పని చేస్తూ ఇద్దరు చిన్నారులను (11, 6 సంవత్సరాలు) చదివిస్తున్న వారి తల్లి బండారి రామ "బ్రెస్ట్ క్యాన్సర్" బారిన పడి మృతి చెందడం కుటుంబాన్ని పూర్తిగా దెబ్బతీసింది. క్యాన్సర్ చికిత్స కోసం రాజు తన శక్తికి మించి సుమారు ?5 లక్షలు ఖర్చు చేసి బసవతారకం హాస్పిటల్‌లో చికిత్స చేయించినా ఫలితం లేకపోవడం, పోషకాహార లోపంతో తల్లి అనుభవించిన బాధ కుల బాంధవుల హృదయాలను కదిలించింది. ఈ నేపథ్యంలో రాయపర్తి మండల ముదిరాజ్ సేవా సమితి ముందుకొచ్చి, మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్ మార్గదర్శకత్వంలో బాధిత కుటుంబానికి ?33,033 ఆర్థిక సహాయం అందించింది. ఈ సహాయ కార్యక్రమంలో పెసర రాజు ముదిరాజ్, పెండెం వెంకటస్వామి ముదిరాజ్ (ఎమ్మార్వో–పర్వతగిరి), దండు చిరంజీవులు ముదిరాజ్, పులి సదానందం ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, ఓరుగంటి తిరుపతి ముదిరాజ్, తాళ్ల రవీందర్ ముదిరాజ్, జట్టబోయిన రాజేందర్ ముదిరాజ్, ముద్రబోయిన సుధాకర్ ముదిరాజ్, చెవ్వ సతీష్ ముదిరాజ్, బండారి అశోక్ ముదిరాజ్, ముద్రబోయిన వెంకన్న ముదిరాజ్, ముదురబోయిన కొమురయ్య ముదిరాజ్, బిక్షపతి ముదిరాజ్, భాషబోయిన నరసయ్య ముదిరాజ్, చెవ్వ యాకయ్య ముదిరాజ్, సోడెపు శ్రీనివాస్ ముదిరాజ్ సహా కుల బాంధవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్ మాట్లాడుతూ, "పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఈ విషయాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి వారికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

# వరంగల్‌లో నవంబర్ 29న జిల్లా స్థాయి వికలాంగుల క్రీడా పోటీలు

**వరంగల్, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

అంధుల విద్యార్థుల దినోత్సవం–2025ను పురస్కరించుకుని జిల్లా స్థాయి వికలాంగుల క్రీడా పోటీలు ఈ నెల 29న జరుగనున్నాయి. వరంగల్ ఓ సిటీ ఇండోర్ స్టేడియంలో ఉదయం 8 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవనున్నాయని జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు తెలిపారు. వికలాంగ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. 18 నుంచి 54 సంవత్సరాల వయస్సు గల అంధులు, చెవిటివారు, శారీరక మరియు మానసిక వికలాంగులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని స్పష్టం చేశారు. పోటీదారులు తప్పనిసరిగా యూడిఐడి/వికలాంగుల ధ్రువపత్రంను తీసుకురావాలని సూచించారు. పోటీల విభాగాలు ఇలా ఉన్నాయి... అంధులకు (విజువల్లీ ఇంపెయిర్డ్) – రన్నింగ్, షాట్‌పుట్, చెస్. చెవిటివారికి (హియరింగ్ ఇంపెయిర్డ్) – రన్నింగ్, షాట్‌పుట్, జావెలిన్ త్రో. శారీరక వైకల్యం (లోకోమోటర్ డిసబిలిటీ) – షాట్‌పుట్, జావెలిన్ థ్రో, క్రికెట్. మానసిక వికలాంగులు (ఇంటెలెక్చువల్ డిసబిలిటీ) – రన్నింగ్, షాట్‌పుట్. జిల్లా గ్రంథాలయ శాఖ, ముక్కోటి శిక్ష విద్యాలయాలు, వికలాంగుల ట్రైనింగ్ సెంటర్లు సంయుక్తంగా ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# రోడ్డు ప్రమాద బాధితుడిని తన వాహనంలోనే ఆసుపత్రికి తరలించిన మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్

**వరంగల్, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**





మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ తన సిబ్బందితో కలిసి అతి త్వరలో స్పందించి ఆసుపత్రికి తరలించడం స్థానికంగా ప్రశంసలు పొందింది. పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సమీపంలో ఏపీ29బిడబ్ల్యూ8303 బైక్‌పై వెళ్తున్న ఆకుల శశాంక్, సాయిరాం అనే వ్యక్తులు బైక్ నియంత్రణ కోల్పోవడంతో డివైడర్ మీద పడిపోయారు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న ఆకుల శశాంక్ తలకు తీవ్ర గాయం తగలడంతో పాటు ఎడమ చేయి విరగడంతో ఎక్కువ రక్తస్రావం జరిగి, అతను అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. అట్టి సమాచారం అందుకున్న వెంటనే ఇన్‌స్పెక్టర్ పి. కిషన్ స్టాఫ్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని, గాయపడిన వ్యక్తి బంధువులకు సమాచారం అందించారు. అంబులెన్స్ ఆలస్యమవుతుందని గ్రహించిన ఇన్‌స్పెక్టర్, పరిస్థితి అత్యవసరమని భావించి పోలీస్ వాహనంలోనే శశాంక్‌ను రోహిణి ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో, మానవత్వంతో స్పందించి ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషించిన పోలీస్ సిబ్బందిని అక్కడున్న ప్రజలు ప్రశంసించారు. స్థానికులు "పోలీసుల వేగవంతమైన స్పందనతో ఒక ప్రాణం ప్రమాదం నుంచి బయటపడింది" అంటూ అభినందనలు తెలిపారు.

# హసన్‌పర్తిలో నూతన ప్రోహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**హసన్‌పర్తి, నవంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల కేంద్రంలోని టిటిఎస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రోహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్టేషన్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే నాగరాజు, ఎక్సైజ్ సీఐ దుర్గా భవానీని శాలువా కప్పి సత్కరించి, పట్టణ పరిధిలోని ఎక్సైజ్ జూరిస్డిక్షన్ వివరాలను సిబ్బంది నుండి తెలుసుకున్నారు. డ్రగ్స్, గంజాయి, గుడుంబా వంటి మత్తు పదార్థాల నిర్మూలనలో కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, హసన్‌పర్తిలో ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటు చేయడంలో సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావులకు ధన్యవాదాలు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. యువత మత్తును దూరం చేసుకొని క్రీడల వైపు మొగ్గు చూపాలి అని అన్నారు. నిజామాబాద్‌లో సీపీగా, అడిషనల్ డీసీపీగా ఉన్నప్పుడు మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసి పనిచేశామని గుర్తుచేశారు. ఎక్సైజ్ అధికారులు రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. హసన్‌పర్తి పరిసరాల్లో అనేక విద్యాసంస్థలు ఉన్న నేపథ్యంలో, విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల రక్షణ, శాంతి భద్రత కోసం ఎక్సైజ్ శాఖ కీలకంగా పనిచేస్తోంది. అక్రమ మద్యం రవాణా, నకిలీ మద్యం తయారీ, స్మగ్లింగ్ వంటి నేరాలను అరికట్టడంలో ఈ కొత్త స్టేషన్ మరింత బలంగా పనిచేయాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకులు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, వరంగల్ అర్బన్ ఎక్సైజ్ డిపిఓ చంద్రశేఖర్, తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్, డిటి రహీమ్, ఆర్ఐ ఫాజిల్, సీఐ హన్మకొండ దుర్గా భవానీ, సీఐ వరంగల్ అర్బన్ ప్రభాకర్ రెడ్డి, సీఐ కాజీపేట చంద్రమౌళి, సీఐ ఖిలా వరంగల్ రాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు నాగేశ్వర్ రావు, నాగయ్య, ఎస్ఐలు వెంకన్న, రమ్య, హెడ్ కానిస్టేబుల్ లు రవి ప్రసాద్, చలపతి, కానిస్టేబుల్ లు సుమన్, మహేందర్, మౌనిక, ఏం రమేష్, భద్రయ్య, సిహెచ్ రమేష్, హరినాధరావు, సివిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలు, ఎస్ఐ దేవేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట-ఉప్పరపల్లి క్రాస్ వద్ద 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆస్పత్రికి శంకుస్థాపన

**విద్య-వైద్య రంగాల పురోగతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**వర్ధన్నపేట, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజల చిరకాల వాంఛ అయిన 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద నేడు శంకుస్థాపన జరిగింది. సుమారు రూ. 28 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న ఈ ఆస్పత్రికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు కలిసి భూమిపూజ నిర్వహించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి నిలిచిపోయింది – ఎమ్మెల్యే నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో వర్ధన్నపేట అభివృద్ధి నామమాత్రంగానే సాగిందని, శిలాఫలకాలు మాత్రమే వేసి పనులు చేపట్టలేదని తీవ్రమైన విమర్శలు చేశారు. ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, క్రీడారంగాల్లో ప్రత్యేక ఫోకస్‌తో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రాంత ప్రజలకు ఎంజీఎంకు వెళ్లకుండానే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ ఆస్పత్రి ఉద్దేశ్యం. డయాలసిస్ సెంటర్ మంజూరవడం వర్ధన్నపేట నియోజకవర్గానికి మరో పెద్ద విజయం. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో మున్సిఫ్ కోర్టు ప్రారంభం, స్టేడియం మంజూరు, విద్య%-%వైద్య రంగాల బలోపేతానికి మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని వివరించారు.

### ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం – కలెక్టర్ సత్య శారద

జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ, మామునూరు ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు నేపథ్యంలో వర్ధన్నపేట ప్రాంత అభివృద్ధికి వేగం చేరిందని అన్నారు. ప్రస్తుతం రోజుకు 300–400 ఓపీ పేషెంట్లు వస్తున్న ఈ ప్రాంతంలో 100 పడకల ఆస్పత్రి పూర్తి అయితే భవిష్యత్తులో విస్తృతంగా వైద్య సేవలు అందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తైతే ఎంజీఎం ఆస్పత్రిపై భారం తగ్గి గ్రామీణ ప్రజలకు అత్యవసర, ప్రసూతి, శస్త్రచికిత్స, పిల్లల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఎం హెచ్ఓ సాంబశివరావు, డీసీహెచ్ రామ్మూర్తి, సూపరింటెండెంట్ నరసింహస్వామి, ఇల్లంద ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ములుగులో మహిళా సంఘాలకు 26.76 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ





**ములుగు, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో మహిళా శక్తీకరణకు ప్రభుత్వం చేపట్టిన వడ్డీ లేని రుణాలు మహిళలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు నియోజకవర్గానికి చెందిన 9 మండలాల స్వయం సహాయక సంఘాలకు మొత్తం ?26 కోట్లు 76 లక్షల విలువైన రుణాల చెక్కులను కలెక్టర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్ర సగటు మహిళ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఒక గ్రూపుకు ?20 లక్షల రుణం అందించే ఇందిరా మహిళా శక్తి పథకం మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతోందని తెలిపారు. అధిక వడ్డీ భారం నుంచి మహిళలను కాపాడేందుకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయమని చెప్పారు. జిల్లాలో మహిళా సంఘాలకు 60 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించగా, వాటి ద్వారా 21,364 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇళ్లపై మాట్లాడుతూ%-% మొత్తం 3,500 ఇళ్లు మంజూరవ్వగా, 2,900 నిర్మాణం ప్రారంభం, 600 స్లాబ్ స్థాయి వరకు పూర్తి అయ్యాయని, నిర్మాణ ఇబ్బందుల దృష్ట్యా 1,300 మందికి ఒక్కొక్కరికి ?1 లక్ష పెట్టుబడి సహాయం అందజేసినట్లు తెలిపారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్థిక పారదర్శకత, అభివృద్ధి వేగం పెరిగిందని పేర్కొన్నారు. త్వరలోనే మహిళా సంఘాల ఆధ్వర్యంలో ములుగు కేంద్రంగా పెట్రోల్ బంక్ ప్రారంభం కానుందని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం %-% లక్షలాది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే అని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతీ మహిళను తన ఆడబిడ్డలా భావించి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నారని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ఎల్డిఎం జయప్రకాశ్, ఏపిడి శ్రీనివాస్, జిల్లా%-%మండల సమాఖ్య ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడలో నిర్మాణ సైట్‌లో ఎమ్మెల్యే, కలెక్టర్‌కు తప్పిన ప్రమాదం



**వేములవాడ, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**


వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలిస్తున్న సమయంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్‌కు పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికంగా జరుగుతున్న గృహ నిర్మాణ పనులను పరిశీలించేందుకు ఇద్దరు అధికారులు నిర్మాణ సైట్‌కి వెళ్లారు. ఈ సందర్భంగా వారు ఒక ఇల్లు యొక్క ప్రథమ అంతస్తు ఫ్లోరింగ్‌ను పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా ఫ్లోర్ కుంగిపోయింది. వెంటనే వెంట ఉన్న సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో ఇద్దరూ కిందకు పడకుండా రక్షించబడ్డారు. అదృష్టవశాత్తూ ఎలాంటి గాయాలు జరగలేదు. ఈ ఘటనపై వెంటనే నిర్మాణ సంస్థపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసి పనుల్లో నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరించారు. నిర్మాణ నాణ్యతపై పూర్తి నివేదిక ఇవ్వాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఘటనా స్థలాన్ని సిబ్బంది సీజ్ చేసి, మరిన్ని ప్రమాదాలు జరగకుండా అదనపు భద్రతా చర్యలు చేపట్టారు.

# క్రిష్టియన్ కాలనీ సీసీ రోడ్డుపై అక్రమ కబ్జా

**రౌడీ మూకతో బెదిరింపులు - ప్రజల్లో భయాందోళనలు**

**వరంగల్, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ క్రిష్టియన్ కాలనీలో సీసీ రోడ్డును కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి, అక్కడే అడ్డంగా కంచె వేసి స్థానికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం, రోడ్డు మొత్తం ప్రజలకు అనుసంధాన మార్గంగా ఉండగా, కొందరు వ్యక్తులు దానిని వ్యక్తిగత ఆస్తిగా మార్చుకునే ప్రయత్నంలో భాగంగా రౌడీ మూకతో కలిసి ప్రజలను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ప్రతిరోజూ స్కూల్‌కు వెళ్లే పిల్లలు, పనికి వెళ్లే కార్మికులు, ఉద్యోగులు ఈ రహదారిలో ప్రయాణించాల్సి ఉంటుందని, అక్రమ కంచె కారణంగా వారు భయంతో ఇళ్లనుంచి బయటకు రావడానికే సంకోచిస్తున్న పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై కంచె వేసి దారిని మూసేయడం ప్రజా హక్కులకు విరుద్ధమని, వెంటనే అధికారులు వచ్చి పరిస్థితిని పరిశీలించి కంచె తొలగించి, అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యపై పలు సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇంకా స్పందన రాలేదని పేర్కొంటూ, పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఎర్రగట్టుగుట్ట దేవస్థాన భూమిపై కబ్జా యత్నాలు భగ్నం

**అసలు సర్వే నెంబర్ 127నే అని తహసిల్దార్ స్పష్టీకరణ**
**కోనేరు ప్రాంతానికీ ప్రత్యేక సర్వే అవసరమని కమిటీ డిమాండ్**

**హసన్‌పర్తి, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

ఎర్రగట్టుగుట్ట దేవస్థానానికి చెందిన భూమిని ఆక్రమించేందుకు కొంతమంది వ్యక్తులు సర్వే నంబర్లను మార్చి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్ మంగళవారం సర్వే బృందంతో కలిసి దేవస్థానం పరిసర ప్రాంతాన్ని సవివరంగా పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు తహసిల్దార్‌కు అందించిన వివరాల ప్రకారం, దేవస్థానానికి చెందిన అసలు సర్వే నంబర్ 127ను కొంతమంది 137 సర్వే నంబర్‌గా మార్చి చూపిస్తూ దేవస్థాన భూమిని అక్రమంగా ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కోనేరు ప్రాంతంపైనా కబ్జాదారుల చూపు పడినందున ఆ ప్రాంతానికీ ప్రత్యేక సర్వే చేయాలని దేవస్థానం కమిటీ విజ్ఞప్తి చేసింది. పరిశీలనలో భాగంగా తహసిల్దార్ కిరణ్ కుమార్ రికార్డులు, పాత పటాలు, భూసర్వే వివరాలను పూర్తిగా పరిశీలించగా ు దేవస్థాన భూమి స్పష్టంగా 127 సర్వే నంబర్‌కే చెందింది. సర్వే నంబర్లు మార్చి కబ్జాకు యత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. పూర్తి పత్రాలను సేకరించి



కమిటీకి అందజేస్తాం. అధికారులు మారిన ప్రతిసారి వివాదాలు రాకుండా దేవస్థాన ఆస్తుల రికార్డులను శాశ్వతంగా పకడ్బందీగా ఉంచుతాం అని ఆయన స్పష్టంచేశారు. ఈ సందర్భంగా నాయకులు తహసిల్దార్‌కు దేవస్థాన భూమి సంబంధిత పత్రాలు, కబ్జా ప్రయత్నాల వివరాలు అందజేశారు. కోనేరు ప్రాంతం కూడా సత్వరమే సర్వే చేయాలని కమిటీ కోరడంతో అధికారులు దీనిపై చర్యలు తీసుకునేలా హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, మాజీ చైర్మన్ జన్ను రవీందర్, మాజీ జెడ్పిటీసీ వింజమూరు వెంకటేశ్వర్లు, 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనుపర్తి కిరణ్, కోడెల మురళి, గొర్రె కిరణ్, సాంబయ్య, హసన్‌పర్తి జిపిఓలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. దేవస్థాన భూమిపై జరుగుతున్న కబ్జా ప్రయత్నాలను అధికారులు తక్షణమే అడ్డుకోవడం పట్ల స్థానిక భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## డిసెంబర్ 4-6 తేదీల్లో హనుమకొండలో..
# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన


**ఇన్స్పైర్ - రాజ్యస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనల కోసం విద్యార్థుల ఎంపిక ప్రారంభం**

**హన్మకొండ, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

జాతీయ విద్యా పరిశోధనా మండలి (ఎన్.సి.ఈ.ఆర్.టి) ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనీ - 2025-26, అలాగే కేంద్ర విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో జరుగే ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన పోటీ (డిఎల్ఈపిసి 2024-25)లకు జిల్లాలోని ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసేందుకు డిలీబీవీపీ 2025-26 అండ్ డిఎల్ఈపిసి 2024-25 జిల్లా స్థాయి పోటీలను డిసెంబర్ 4, 5, 6 తేదీల్లో హనుమకొండ విద్యానగర్‌లోని సెయింట్ పీటర్స్ ఎడ్యూ స్కూల్ లో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. వెంకటరెడ్డి ప్రకటించారు. 2024%-%25లో ఇన్స్పైర్ అవార్డులకు ఎంపికైన విద్యార్థులు తమ మోడళ్లను, ప్రాజెక్టులను పూర్తిగా సిద్ధం చేసుకుని పోటీలకు తప్పనిసరిగా హాజరవాలని ఆయన సూచించారు. ఇదే వేదికపై రాజ్యస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనీ (ఆర్.ఎస్.బివిపి)కు సంబంధించిన డిలీబీవీపీ సైన్స్ ఫెయిర్ కూడా జరగనుంది. ఈసారి ప్రదర్శనలకు ఎన్.సి.ఈ.ఆర్.టి సూచించిన ప్రధాన ఇతివృత్తం స్టెమ్ ఫర్ వికసిట్ అండ్ ఆత్మనిర్భర్ భారత్. దీనికి అనుగుణంగా విద్యార్థులు క్రింది ఏడు ఉప ఇతివృత్తాల్లో తయారు చేసిన ప్రదర్శనలను సమర్పించాల్సి ఉంటుంది: స్థిరమైన వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ-ప్లాస్టిక్‌లకు ప్రత్యామ్నాయాలు, గ్రీన్ ఎనర్జీ, ఉద్భవిస్తున్న సాంకేతికతలు, వినోద గణిత నమూనాలు, ఆరోగ్యం-పరిశుభ్రత, నీటి సంరక్షణ-నిర్వహణ. ప్రతి పాఠశాల నుండి గరిష్టంగా నాలుగు ఎగ్జిబిట్లు మాత్రమే (జూనియర్ విభాగం 6-8 తరగతులు: 2, సీనియర్ విభాగం 9-12 తరగతులు: 2). గతంలోనే ప్రకటించిన గూగుల్ ఫారమ్ లింక్‌ల ద్వారా రిజిస్ట్రేషన్ చేసిన ప్రదర్శనలన్నీ తప్పనిసరిగా పోటీలో పాల్గొనాలని డీఈఓ సూచించారు. రిజిస్ట్రేషన్ లింక్‌లు:

DLBVP/DLEPC - https://forms.gle/RQs5Sv4CZew7oW2x7 ఇన్స్పైర్ రైట్-అప్- https://forms.gle/wRXAaJzhyvBkvtyK6

జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి మాట్లాడుతూ, ప్రతి ప్రదర్శనకు ఒక్క విద్యార్థి మాత్రమే పాల్గొనడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫారాలు, రైట్-అప్, రెండు కాపీలు, బోనఫైడ్ సర్టిఫికేట్‌ను రిజిస్ట్రేషన్ కౌంటర్లో తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ఇన్స్పైర్ నామినేషన్‌లో పేర్కొన్న శీర్షికల్లో ఎలాంటి మార్పులు అనుమతించబడవని స్పష్టం చేశారు. పాల్గొనే విద్యార్థులు డిసెంబర్ 4న మధ్యాహ్నం 1:30 గంటలకు స్కూల్‌కు చేరుకొని తమ ప్రదర్శనలను కేటాయించిన ప్రదేశాల్లో అమర్చుకోవాలి. అదే విధంగా డిసెంబర్ 5న రెడ్యూసింగ్ పొల్యూషన్ ఇతివృత్తంపై రాష్ట్రస్థాయి సెమినార్ కూడా అదే ప్రాంగణంలో నిర్వహించనున్నారు.




# పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**వరంగల్ జిహెచ్ఎస్ రంగసాయిపేటలో ప్రారంభమైన శిక్షణ**

**వరంగల్, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇటీవల ఎన్నికైన 34 మంది పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం జిహెచ్ఎస్ రంగసాయిపేటలో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కోర్స్ డైరెక్టర్‌గా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ) సుజన్ తేజ నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్నపిల్లలతో పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయులు స్నేహపూర్వకంగా, ప్రేమతో మెలగాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు క్రీడా సామాగ్రి, బోధన సామాగ్రి అందజేస్తోందని, వాటిని వినియోగించి బోధనను మరింత ఆకర్షణీయంగా, కార్యకలాపాల ఆధారంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కోర్స్ డైరెక్టర్ సుజన్ తేజ మాట్లాడుతూ, ఈ ఐదు రోజుల శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ముందస్తు బాల్య విద్య (ఈసీసీఈ) సూత్రాలు, క్రియాత్మక బోధన, ఆటల%-%పాటల ఆధారిత నేర్పింపు విధానాలను పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచించారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆయాల నియామకం పూర్తయిందని, వారు ఉపాధ్యాయులకు అన్ని విధాల సహకరిస్తారని తెలిపారు. త్వరలోనే ఈసీసీఈ కేంద్రాలు ప్రారంభమైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నిర్వహణ విధానంపై అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎస్ రంగసాయిపేట ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఏవిఆర్ చార్యులు, టి.శ్రీధర్ గౌడ్, బి.రాయపరెడ్డి, సిహెచ్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దీక్ష దివాస్ సన్నాహకాలు హైటెన్షన్

**కేటీఆర్ రాకతో బిఆర్ఎస్ దూకుడు**
**కడియం, ప్రభుత్వం పై నేతల ఘాటు దాడులు**

**హన్మకొండ, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

బిఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న దీక్ష దివాస్ కార్యక్రమం నేపథ్యంలో జిల్లాలో రాజకీయ వేడి గరిష్టానికి చేరింది. ఈ కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్ల కోసం మంగళవారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభుత్వంపై, ముఖ్యంగా కడియం శ్రీహరి పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ు ప్రతి సంవత్సరం నవంబర్ 26 నుంచి డిసెంబర్ 9 వరకూ 11 రోజులపాటు దీక్ష దివాస్ నిర్వహిస్తున్నాం. రేపు ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తృత సన్నాహక సమావేశం జరుగుతుంది. మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులందరూ పాల్గొంటారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారు అని ప్రకటించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తన ప్రసంగంలో కడియం శ్రీహరి పై నేరుగా దాడి చేస్తూ ు అవసరం వచ్చినప్పుడు పార్టీ మార్చడం%ో% అదే కడియం శ్రీహరి బ్రాండ్. రాజీనామా చేయనని అంటున్నావు, సరి%ో% కానీ ప్రజలు, పార్టీ నీ బహిష్కరణకు సిద్ధంగా ఉన్నారు అని ఘాటుగా విమర్శించారు. రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న బీసీలను రిజర్వేషన్ల పేరిట మోసం చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వసాధారణమైపోయిందని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, హరి రమాదేవి, కార్పొరేటర్లు చెన్నం మధు, రంజిత్ రావు, సోద కిరణ్, జోరిక రమేష్, పులి రజనీకాంత్, మేకల బాబు తదితరులు పాల్గొన్నారు.




# వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**





**వర్ధన్నపేట, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే అధికార క్యాంప్ కార్యాలయ ఆవరణలో మంగళవారం వడ్డీలేని స్వయం సహాయక రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పర్వతగిరి, వర్ధన్నపేట, ఐనవోలు, హసన్‌పర్తి మండలాలకు చెందిన మహిళా సంఘాలకు ఇందిరమ్మ వడ్డీలేని రుణాల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మహిళలు ఆర్థికంగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఎపిఎం నారాయణ, మహిళా సంఘాల సభ్యులు, నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల సమస్యల పరిష్కారంపై సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమం

**హసన్‌పర్తి మండలంలోని వంగపాడు, బైరాన్‌పల్లి గ్రామాల్లో ఎఫ్ఎమ్ఎమ్ సాంఘిక సేవాసంస్థ నిర్వహణ**



**హన్మకొండ, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

మహిళలపై జరుగుతున్న హింస, వివక్ష, సమస్యల పరిష్కారాలు మరియు సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించేందుకు హసన్‌పర్తి మండలంలోని వంగపాడు, బైరాన్‌పల్లి గ్రామాల్లో ఎఫ్ఎమ్ఎమ్ సాంఘిక సేవా సంస్థ హనుమకొండ ఆధ్వర్యంలో సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ ఇసంపల్లి సుదర్శన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బత్తుల కరుణ మాట్లాడుతూ ు ప్రస్తుతం సమాజంలో మహిళలు కుటుంబంలోనే కాక ఉద్యోగప్రదేశాలలో కూడా వివిధ రకాల హింసకు గురవుతున్నారని పేర్కొన్నారు. మహిళలపై గృహ హింసకు వివక్ష, ఆర్థిక ఆధీనత, శారీరక మరియు మానసిక ఒత్తిడి, సామాజిక నిర్బంధాలు ప్రధాన కారణాలని తెలిపారు. మహిళల సమస్యలు ఎదురైనప్పుడల్లా వారు ధైర్యంగా ముందుకు వచ్చి తమ హక్కులను వినియోగించుకోవాలని ఆయన మహిళలకు సూచించారు. హింసకు గురైన మహిళలు వెంటనే 181 సఖి టోల్ ఫ్రీ నెంబర్, లేదా 100 పోలీస్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటారని వివరించారు. మహిళలు స్వయంసమృద్ధి సాధించేందుకు ఆర్థిక సాధికారత ఎంతో కీలకమని కూడా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ట్రైనర్స్ లత, ఝాన్సీ, ఆశా కార్యకర్తలు ఇందిరా, సంధ్యా, రేణుక తదితరులు పాల్గొన్నారు. వంగపాడు%-%బైరాన్‌పల్లి గ్రామాలలో కలిపి సుమారు 80 మంది మహిళలు శిక్షణలో పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 4 మందికి, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 36 మందికి కోర్టు జరిమానాలు

**వరంగల్, నవంబర్ 25(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన నాలుగు మంది వాహనదారులను ట్రాఫిక్ పోలీసులు పట్టుకుని కోర్టుకు హాజరుచేశారు. ఈ కేసులను విచారించిన వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. లక్ష్మీనారాయణ మొత్తం రూ. 2,300/- జరిమానా విధించారు. అదే విధంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 36 మందికి మొత్తం రూ. 31,700/- జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ వివరాలను వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే. సుజాత తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర

**ఇళ్ల స్థలాల రద్దుపై భూపాలపల్లిలో రాజకీయ వేడి**

**భూపాలపల్లి, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**




జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను రద్దు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భూపాలపల్లిలో పెద్ద ఎత్తున వివాదం రగిలిస్తోంది. స్థలాల రద్దును వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు చేపట్టిన నాలుగు రోజుల రీలే నిరాహార దీక్షకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మద్దతుగా చేరారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆయనతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించారు. దీక్షలో పాల్గొన్న గండ్ర మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారి అభ్యర్థన మేరకు కలెక్టర్ కార్యాలయం పక్కన స్థలాలు కేటాయించాం. తర్వాత గణపురం మండలం మైలారం గ్రామంలో 37 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, కలెక్టర్ చేతుల మీదుగా పట్టాలు కూడా ఇచ్చాం. ఇప్పుడు ఆ కేటాయింపులను రద్దు చేయడం పూర్తిగా అన్యాయం, హేయమైన చర్య అని అన్నారు. గండ్ర ప్రభుత్వం తీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ౹ జర్నలిస్టులు సమాధానం కోరుతూ నాలుగు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. అయినా ప్రభుత్వం ఒక్కసారి సమస్య తెలుసుకోవాలనే ప్రయత్నం చేయలేదు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి అతి పెద్ద నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ప్రతిరోజూ ఈ దారిలో వెళ్లినా సమస్యను పట్టించుకోలేదు. కలెక్టర్ కార్యాలయం ఎదుటే దీక్ష జరుగుతోంది%ొ% కలెక్టర్ రోజూ అక్కడి నుంచే వెళ్లినా ఎందుకు స్పందించడం లేదు? అని ప్రశ్నించారు. దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ గండ్ర అన్నారుమీ పోరాటం న్యాయపోరాటం. ఇళ్ల పట్టాలు వచ్చి, మీరు ఇల్లు కట్టుకునే వరకు మా పార్టీ మీకు అండగా ఉంటుంది. మీతో కలిసి నిలబడతాం. ఫోర్త్ ఎస్టేట్ అయిన జర్నలిస్టులను ఇబ్బంది పెట్టడం ప్రజాస్వామ్యం కాదు. వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలి. అదే నిర్లక్ష్యం కొనసాగితే ఈ ఉద్యమం భూపాలపల్లిలో మాత్రమే కాదు.. మండలాలు, గ్రామాలు దాటి మొత్తం జిల్లాకు విస్తరిస్తుంది అని హెచ్చరించారు.

## టీఎన్జీవోస్ స్థలం కబ్జాలో ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉందన్న వార్తలు నిరాధారం

**టీఎన్జీవోస్ యూనియన్ హనుమకొండ స్పష్టం**

**హన్మకొండ, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**



టీఎన్జీవోస్ యూనియన్‌కు చెందిన విలువైన స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రజా ప్రతినిధులు సహకరిస్తున్నారన్న సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను టీఎన్జీవోస్ యూనియన్ హనుమకొండ తీవ్రంగా ఖండించింది. ఈ వార్తలు పూర్తిగా నిరాధారమని స్పష్టం చేసింది. టీఎన్జీవోస్ కాలనీ 100 ఫీట్ల రోడ్డులో ఉన్న వెంకటేశ్వర గుడి ఎదురుగా గల యూనియన్ స్థలంలోని గ్రంథాలయాన్ని కొద్దిరోజుల క్రితం కబ్జాదారులు అర్ధరాత్రి వచ్చి ధ్వంసం చేశారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశామని యూనియన్ నేతలు తెలిపారు. పక్క జిల్లాల నుంచి వచ్చిన కొంతమంది అసాంఘిక వ్యక్తులే ఈ విధ్వంసానికి పాల్పడ్డారని యూనియన్ పేర్కొంది. సంఘటన వివరాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి, స్థలం ఆక్రమణకు గురికాకుండా పూర్తిగా రక్షిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసిన దాస్యం వినయ్ భాస్కర్ కూడా ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా తగిన సహకారం అందించారని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ తెలిపారు. కొంతమంది సోషల్ మీడియాలో స్థల కబ్జా వెనుక స్థానిక ప్రజాప్రతినిధుల హస్తం ఉందంటూ ప్రచారం చేయడం బాధాకరమని యూనియన్ పేర్కొంది. ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు లేదా బంధువులు ఈ ఘటనలో ఎలాంటి ప్రమేయం లేదు. వారి పేర్లు అనవసరంగా లాగొద్దని టీఎన్జీవోస్ యూనియన్ విజ్ఞప్తి చేసింది. స్థలంపై పూర్తి యాజమాన్యహక్కులు టీఎన్జీవోస్ యూనియన్‌దే. సంబంధిత అన్ని డాక్యుమెంట్లు మా వద్ద ఉన్నాయి. ఎవరు అక్రమ కబ్జాకు ప్రయత్నించినా చట్టపరమైన చర్యలు తప్పవని నాయకత్వం స్పష్టం చేసింది.

## కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అన్యువల్ స్పోర్ట్స్ డే ప్రారంభం

**వరంగల్, నవంబర్ 25(జై భీమ్ న్యూస్)**



కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో వార్షిక క్రీడోత్సవాలను (అన్యువల్ స్పోర్ట్స్ డే) మంగళవారం ఘనంగా ప్రారంభించారు. స్పోర్ట్స్ ఇంచార్జ్ తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆటల పోటీలకు శ్రీకారం చుట్టగా, ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ క్రీడా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ వై. వెంకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థినుల్లో మానసిక ఉల్లాసం, ఉత్సాహం, ధైర్యం పెంచడంలో క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను ప్రస్తావించారు. ఆటలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తమ కళాశాల విద్యార్థినులు యూనివర్సిటీ తరఫున రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ ఇంచార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ త్రో బాల్, బాస్కెట్బాల్, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, రన్నింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అకాడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, సురేందర్, సాయి తరుణ్, కిరణ్, వైష్ణవి, యశస్విని, వీణ, దీప్తి, రచన, శ్రీజ, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు. నాన్%-%టీజింగ్ సిబ్బంది సభ్యులు యాదగిరి, సుమన్, సాయి, చాగంటి శ్రీనివాస్, జ్యోతి, లావణ్య, చైతన్య, ఫిరోజ్, తాజ్ బాబా తమ సేవలు అందించారు. క్రీడాపోటీలకు శివ, శ్రీరామ్, భార్గవి కోచులుగా వ్యవహరించగా, ప్రతి ఆటకు ఫైనల్ ఇయర్ విద్యార్థినులు శివాని, అక్షయ విజయలక్ష్మి, శ్రావ్య, తనిష్కా, సాహిత్య, శ్రీహర్షిని, అక్షయ, చిన్మయి తదితరులు కోఆర్డినేటర్లుగా బాధ్యతలు స్వీకరించారు.

## రైస్ మిల్లర్లతో సమీక్షగిట్టుబాటు ధరకే ధాన్యం కొనాలి

**- వరంగల్ కలెక్టర్ సత్య శారద**

**వరంగల్, నవంబర్ 25(జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డిఆర్డిఓ రామ్ రెడ్డి, డీఏఓ అనురాధ, డిటిఒ శోభన్ బాబు, సివిల్ సప్లయ్స్ అధికారులు కృష్ణయ్య, సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖతో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 149 మిల్లుల్లో 90 మిల్లులు ఉపయోగంలో ఉన్నాయని, వీటిలో 57 మిల్లులకు ట్యాగింగ్ పూర్తయిందని తెలిపారు. గత సీజన్‌లో పాల్గొనని 5 మిల్లులకు, కొత్తగా ఏర్పాటైన 2 మిల్లులకు ట్యాగింగ్ చేయుచున్నామని చెప్పారు. ఇంకా కొన్ని మిల్లుల్లో టెండర్ ధాన్యం పెండింగ్ ఉండటంతో వాటి పరిశీలన కొనసాగుతున్నట్లు వెల్లడించారు. డిఫాల్టర్ మిల్లులకు కేటాయింపులు చేయలేదని స్పష్టం చేశారు. బ్యాంక్ గ్యారెంటీలు, ప్యాడీ క్లీనర్లు, టర్పాలిన్లు, గన్ని బ్యాగులు, ట్యాగింగ్, ఓపిఎంఎస్ విధానాలపై సమగ్ర సమీక్ష జరిగింది. రైతులు పండించిన పంటను ప్రభుత్వ గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు–మిల్లర్లు పూర్తిస్థాయి సమన్వయం పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని నిర్ణీత గడువులో మిల్లింగ్ పూర్తి చేసి కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్)ను ప్రభుత్వ గోదాములకు తప్పనిసరిగా సమయానికి అందించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించడం ప్రతి మిల్లర్ బాధ్యత అని పేర్కొన్నారు. మిల్లర్లు తమ సమస్యలు, సూచనలు సమావేశంలో వెల్లడించగా, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తక్షణ సూచనలు చేశారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్ ప్రెసిడెంట్ గోనెల రవీందర్ రావు, సెక్రటరీ బూరెల సత్యనారాయణ, ఇరుగు కోటేశ్వర్ రావు, గౌరవాధ్యక్షులు తోట సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన చేప పిల్లల ఎంపికపై శిక్షణ కార్యక్రమం



**హన్మకొండ, నవంబర్ 25(జై భీమ్ న్యూస్)**

కాజీపేట మండలం కడిపికొండలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), మామునూరు తరఫున నేడు చేపల పెంపకదారుల కోసం నాణ్యమైన చేప పిల్లల ఎంపిక మరియు రవాణా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎస్. బిందు మాధురి మాట్లాడుతూ, చేపల పెంపకంలో నాణ్యమైన చేప పిల్లల ప్రాముఖ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. మంచి ఉత్పాదకత కోసం ఆరోగ్యవంతమైన చేప పిల్లల ఎంపిక తప్పనిసరి అని తెలిపారు. ఆమె మాట్లాడుతూ ౹ రవాణా సమయంలో సరైన ఆక్సిజన్ ఏర్పాటు ఉండాలి. రవాణాకు ముందు చేప పిల్లలకు ఆహారం ఇవ్వకూడదు. వాహనాన్ని నేరుగా ఎండలో కాకుండా నీడ ప్రదేశంలో నిలిపివేయాలి. పోషక లోపాలు లేని, ఆరోగ్యకరమైన చేప పిల్లలను మాత్రమే ఎంపిక చేయాలని సూచించారు. చేప పిల్లల ఎంపికలో పాటించాల్సిన ముఖ్య లక్షణాలుగా ౹ గాయాలు లేని చేప పిల్లలు, వంకరలు, తిరుగుళ్లు లేని శరీర ఆకృతి, సహజమైన మంచి రంగు, చెరువులో విడదల చేసే ముందు నీటి ఉష్ణోగ్రతకు చేప పిల్లలను అలవాటు చేయడం వంటి సూచనలు మత్స్యకారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. గణేష్ (మత్స్యశాస్త్రవేత్త), డాక్టర్ ఎ. రాజు (వ్యవసాయ శాస్త్రవేత్త), డాక్టర్ జె. సాయి కిరణ్ (పశువైద్య శాస్త్రవేత్త) సహా పలువురు నిపుణులు పాల్గొన్నారు. మత్స్యకారులు ఆసక్తిగా శిక్షణను స్వీకరించారు.

## సీఈఐఆర్ యాప్‌తో ట్రేస్ చేసిన మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేసిన మడికొండ పోలీసులు

**మడికొండ, నవంబర్ 25(జై భీమ్ న్యూస్)**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో కొద్దిరోజుల క్రితం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ట్రేస్ చేసి, బాధితులకు తిరిగి అందజేశారు. మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో ట్రేసింగ్ చేయబడిన ఈ మొబైల్ ఫోన్లు మంగళవారం అధికారికంగా యజమానులకు అప్పగించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. సీఐ కిషన్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ కోల్పోయిన వారు వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి, సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే ట్రేసింగ్ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. ప్రజలు తమ మొబైల్‌ల భద్రతపై జాగ్రత్తలు పాటించాలని, ఎక్కడైనా పోగొట్టుకుంటే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మడికొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## నెక్కొండ-పర్వతగిరి ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను పరిశీలించిన డీఎంహెచ్‌వో డా. బి. సాంబశివరావు



**వరంగల్, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు మంగళవారం నెక్కొండ మండలం, పర్వతగిరి ప్రాంతాల్లోని ఆరోగ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆయన ఎంపీపీ స్కూల్ నెక్కొండలో జరుగుతున్న కిశోర రక్ష హెల్త్ స్క్రీనింగ్, అలాగే పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్యం మహిళ క్లినిక్ కార్యకలాపాలను సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. కిశోర రక్ష కార్యక్రమం ద్వారా విద్యార్థినీ-విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నామని డీఎంహెచ్‌వో తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్య సమస్యలను సకాలంలో గుర్తించి వైద్య సిబ్బందికి తెలియజేయాలి. విద్యార్థులు కూడా తమ శారీరక, మానసిక సమస్యలను నిర్భయంగా వైద్యులకు తెలియజేయాలని సూచించారు. తర్వాత పర్వతగిరి ఆరోగ్యం మహిళ క్లినిక్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో, అక్కడ జరుగుతున్న పరీక్షల విధానాన్ని పరిశీలించారు. స్త్రీలకు ఉచితంగా అన్ని రకాల పరీక్షలు, రక్తశాంపిళ్ల సేకరణ, నర్సంపేటలోని తెలంగాణ హబ్ ద్వారా ల్యాబ్ టెస్టులు నిర్వహించి, వచ్చిన రిపోర్టుల ఆధారంగా చికిత్సలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తల నుంచి వైద్యాధికారుల వరకు ప్రజల అవసరాల నిమిత్తం నిరంతరం సేవలు అందించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే ఎవరికీ మినహాయింపు లేదు, తగిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి సీసీ నాగరాజు, ఇతర వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇంద్రనగర్ సర్పంచ్ అభ్యర్థి అంబాల రాజ్‌కుమార్

**అదరించి ఆశీర్వదించండి : అభివృద్ధి చేసి చూపిస్తా**

**ఎల్కతుర్తి, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**



ఎల్కతుర్తి మండల పరిధిలోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి అంబాల రాజ్‌కుమార్ రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామస్థులను ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగియగానే రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. మా గ్రామ అభివృద్ధి కోసం సరైన అభ్యర్థిని గెలిపించాలని గౌరవ గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సోదరీమణులను కోరుతున్నానని తెలిపారు. మీ ఇంట్లో ఉండే వ్యక్తిగా, మీ దీవెనలను పొందుతూ, ఎన్నో సంవత్సరాలుగా మీకు చేదోడు%-%వాదోడిగా సేవ చేస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలన్న సంకల్పంతో మరోసారి మీ ముందుకు వచ్చాను. నాకు ఒక అవకాశాన్ని ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తానని రాజ్‌కుమార్ తెలిపారు. గ్రామస్థుల ఆశీర్వాదంతో ఇంద్రనగర్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని సంకల్పించినట్లు సర్పంచ్ అభ్యర్థి రాజ్‌కుమార్ ఈ సందర్భంగా మీడియాతో అన్నారు.

# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

**రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి**
**ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం**
**ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి**
**అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ**

**అయోధ్య,నవంబర్25(జై భీమ్ న్యూస్):**

భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంధాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# వేలేరు పీఏచ్సీలో సమీక్షా సమావేశం





**లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని డీఎంహెచ్‌ఓ అప్పయ్య ఆదేశం**

**హన్మకొండ, నవంబర్ 25(జై భీమ్ న్యూస్)**

వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సమగ్రంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని హనుమకొండ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ. అప్పయ్య ఆదేశించారు. వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో ఆయన మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 5,159 మంది టీబీ సోకే అవకాశం ఉన్న ఎనిమిది రకాల గ్రూపుల్లోని వ్యక్తులను స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 2,749 మందినే పరీక్షించారని పేర్కొన్నారు. మిగతా లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన వారికి ఎక్స్%-%రే పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీల విషయంలో తొలి మూడు నెలల్లోనే నమోదు చేసి, ప్రసవం వరకూ మరియు ప్రసవానంతరం కూడా సమయానికి ఫాలోఅప్ సేవలను అందించాలన్నారు. గర్భధారణ ప్రారంభం నుంచే పుట్టబోయే బిడ్డ ఆడైనా, మగవాడైనా సమానంగా ఆదరించాలని కౌన్సెలింగ్ చేయడం తప్పనిసరి అని వైద్య సిబ్బందికి సూచించారు. కొంతమంది మహిళలు వైద్యుల సూచన లేకుండా స్వయంగా అబార్షన్ మాత్రలు వాడి ప్రాణాలకు ప్రమాదం తెచ్చుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల దుకాణాల వారు ఇలాంటి మాత్రలు విక్రయిస్తే, వారి మీద చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్లకు సంబంధించిన సమాచారం ఎవరైనా తెలుసుకున్నట్లయితే 63000 30940 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ టీచర్లు, మహిళా సమాఖ్యలు, ఫీల్డ్ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ నవీన్, డాక్టర్ విశాలి, హెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓకే స్కూలుకు రెండు పేర్లు ఉన్నట్లు ఆధారాలు

**చూపించిన చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి?**
**జిల్లా అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించిన వామపక్ష విద్యార్థి సంఘాలు**

**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా కేంద్రం లోని రెడ్డి కాలనీలో వికాస్ స్కూల్ పేరిట పర్మిషన్ తీసుకొని మాస్టర్ జి స్కూల్ పేరుతో కొనసాగిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాలు స్పష్టమైన ఆధారాలు చూపించినప్పటికీ హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని, చర్యలు తీసుకోకపోవడం లో ఉన్న ఆంతర్యం ఏంటని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ప్రశ్నించారు.బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారులను విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలిసి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొనసాగిస్తున్న మాస్టర్ జి స్కూల్ ను తక్షణమే మూసివేయాలని, విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా వేరే స్కూలుకు షిఫ్ట్ చేయాలని, విద్యార్థుల వద్ద వసూలు చేసిన అన్ని రకాల ఫీజులను తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి ఇప్పించాలని, మాస్టర్ జి పేరుతో ఎలాంటి పర్మిషన్ లేకున్నా విద్యార్థులను, తల్లిదండ్రులను, సంబంధిత అధికారులను,




రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తూ స్కూల్ నడిపిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ రకమైనటువంటి స్కూల్స్ జిల్లాలో అనేకం కొనసాగుతున్నాయని తక్షణమే వాటన్నింటిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని సంబంధిత విద్యాశాఖ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మొగిలి వెంకటరెడ్డి (పి.డి.ఎస్.యు),గడ్డం నాగార్జున (ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్), భాష బోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్),బి.నరసింహారావు (పి.డి.ఎస్.యు), మంద శ్రీకాంత్ (ఎస్.ఎఫ్.ఐ), డానియల్ (పి.డి.ఎస్.యు) ప్రణీత్ (ఏఐఎస్ఎఫ్), జస్వంత్(ఎస్ఎఫ్ఐ) తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులు 500 ఏళ్ల కల నెరవేరింది

**అయోధ్య కోసం ఎందరో త్యాగాలు ..బలిదానాలు**
**వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరుతుంది**
**ధ్వజారోహణ్ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్**

**అయోధ్య,నవంబర్25(జై భీమ్ న్యూస్):**

అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలు ఈరోజు సంతోషంగా ఉంటాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ఆలయ శిఖరంపై ప్రధానమంత్రి మోదీతో కలిసి కాషాయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ఈరోజు ఎంతో శుభదినమని, ఈ క్షణాల కోసం, రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరిందని అన్నారు. 'మహంత్ రాజచంద్ర దాస్ మహారాజ్, దాల్మియా, అశోక్ సింఘాల్ సహా అనేక మంది సాధువులు, విద్యార్థులు, అన్నిరంగాలకు చెందిన ప్రజలు ప్రాణత్యాగాలు చేశారు. ఆలయ నిర్మాణం కోసం వారు కన్న కలలు నేటికి ఫలించాయి' అని మోహన్ భాగవత్ అన్నారు. ఈరోజుతో ఆలయ శాస్త్రీయ ప్రక్రియ పూర్తయిందని, ధ్వజారోహణ నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. రామాలయ నిర్మాణం కోసం 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కాషాయ జెండా, భగవద్ధ్వజం, ధర్మధ్వజం ఈరోజు ఆలయ శిఖరంపై ఆవిష్కృతమైందని మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు తమ సత్వగుణాన్ని 500 ఏళ్లుగా చాటుకుంటూ వచ్చారని, ఎట్టకేలకు రామ్‌లల్లా మందిర నిర్మాణం జరిగి బాలరాముడు మన కళ్లముందు ఉన్నారని అన్నారు. సత్యం, ధర్మానికి రామాలయం ప్రతీక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు మనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు చెప్పుకునే రోజు ఇదని అన్నారు. ఈదేశంలో పుట్టిన వారంతా మన పెద్దసోదరులని, ఎన్నో అంచనాలతో ప్రపంచం మనవైపు చూస్తోందని, వాటిని సాకారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ నిర్మాణం కోసం ఎంతో మంది ఆశతో ఎదురుచూశారని.. వారి సంకల్పం నేటితో నెరవేరిందని చెప్పుకొచ్చారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును వ్యాపింపజేసిన రామరాజ్య 'ధ్వజం' ఇప్పుడు శిఖరంపై కూర్చుందని తెలిపారు. ధ్వజం అనేది ఒక చిహ్నం అని చెప్పారు. 500 సంవత్సరాల కల ఇన్నాళ్లకు నెరవేరిందని తెలిపారు.ఇక ధ్వజారోహణ కార్యక్రమానికి ముందు ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రత్యేక పూజలు చేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ హాజరయ్యారు.రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. 'ధ్వజ్ ఆరోహణ్' కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

# అంగరంగ వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం

**22 అడుగుల కాషాయ జెండా ఆవిష్కరణ**

**అయోధ్య,నవంబర్25(జై భీమ్ న్యూస్):**

అయోధ్యలో కాషాయ ధ్వజారోహణ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ.. అయోధ్యకు చేరుకున్నారు. రామ మందిర నిర్మాణ పనుల్లో భాగంగా ఆలయ శిఖరంపై కాషాయ ధ్వజాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఆలయ పనులు పూర్తయ్యాయనడానికి గుర్తుగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అయోధ్య శ్రీరామ్‌లల్లా ప్రధాన ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామాలయంపై 22 అడుగుల కాషాయ జెండాను మోడీ ఆవిష్కరించారు. రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. 'ధ్వజ్ ఆరోహణ్' కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

# డిసెంబర్‌లో పంచాయతీ ఎన్నికలు

**షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్**




**హైద్రాబాద్, నవంబర్ 25 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం సాయంత్రం అధికారిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈసారి ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయని ఎన్నికల సంఘం తెలియజేసింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ၊ మొదటి విడత పోలింగ్: డిసెంబర్ 11, రెండో విడత పోలింగ్: డిసెంబర్ 14, మూడో విడత పోలింగ్: డిసెంబర్ 17. ఓటింగ్ జరిగిన రోజునే ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించనున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. తెలంగాణలోని మొత్తం 31 జిల్లాల్లో 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారయ్యాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వేడి మొదలై, అభ్యర్థుల కసరత్తులు ఊపందుకున్నాయి. గ్రామాల్లో ప్రచార వాతావరణం నెలకొనగా, ప్రజలు కూడా తమ స్థానిక నాయకుల ఎంపికలో చురుగ్గా పాల్గొనడానికి సిద్ధమవుతున్నారు.



# పలక్ ముచ్చల్ ఇన్‌స్టా పోస్ట్‌తో స్పష్టత.. స్మృతి


## పలాశ్ పెళ్లి ఎందుకు వాయిదా పడిందంటే!

ప్రముఖ సింగర్, పలాశ్ ముచ్చల్ సోదరి పలక్ ముచ్చల్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టి స్పష్టమైన వివరణ ఇచ్చారు. భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన %–% సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ వివాహం ప్రస్తుతానికి వాయిదా పడిందని, దీనికి కారణం స్మృతి డ్రి శ్రీనివాస్ మంధానకు ఏర్పడిన తీవ్ర అనారోగ్యమేనని తెలిపారు. వివాహ వేడుకలు మెహందీ, హల్దీ, సంగీత్‌తో సందడిగా సాగినా, ఆఖరి రోజు శ్రీనివాస్ మంధానకు గుండె సంబంధిత లక్షణాలు కనిపించడంతో ఆయనను తక్షణమే సాంగ్లీలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స అందుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో పెళ్లి కొనసాగించడం సాధ్యం కాకపోవడంతో స్మృతి స్వయంగా వివాహాన్ని వాయిదా వేస్తున్నట్టు ఆమె మేనేజర్ ప్రకటించారు. ఇదే సమయంలో ఆదివారం రాత్రి పలాశ్ ముచ్చల్ కూడా వైరల్ ఇన్ఫెక్షన్, అసిడిటీ సమస్యలతో అస్వస్థతకు గురవడంతో ఆస్పత్రికి వెళ్లారు. అయితే చికిత్స అనంతరం ఆయన డిశ్చార్జి అయినట్టు సమాచారం. పలక్ ముచ్చల్ తన పోస్టులో "ఈ కష్ట సమయంలో రెండు కుటుంబాల గోప్యతను గౌరవించాలని, అనవసర రూమర్లు పెట్టవద్ద"ని కోరారు. స్మృతి సోషల్ మీడియా నుంచి పెళ్లి ఫొటోలు తొలగించడంతో ఊపందుకున్న పుకార్లకు ఇది అధికారిక సమాధానంగా మారింది.

# ధర్మేంద్ర హేమ కోసం మతం మారాడా..?

## రూ.2000 టిప్స్‌తో లైట్‌మెన్‌ను 'కొనేసిన' రొమాంటిక్ హీరో!

బాలీవుడ్ లెజెండ్ ధర్మేంద్ర (89) మరణంతో ఆయన ప్రేమకథ మళ్లీ వెలుగులోకి వచ్చింది. 1970ల్లో హేమమాలినితో ప్రేమలో పడిన ధర్మేంద్ర, ఆమె కోసం ఏకంగా మతం మార్చుకుని రెండో పెళ్లి చేసుకున్న విషయం అప్పట్లో దేశవ్యాప్త సంచలనం సృష్టించింది. 19 ఏళ్లకే పంజాబ్ అమ్మాయి ప్రకాశ్ కౌర్‌ను పెళ్లి చేసుకుని సన్నీ, బాబీ, ఇద్దరు కూతుళ్లకు తండ్రిగా ఉన్న ధర్మేంద్రకు 'షోలే', 'సీతా ఔర్ గీతా' వంటి సినిమాల సెట్‌ల్లో హేమతో అనుబంధం ఏర్పడింది. ముఖ్యంగా 'షోలే' షూటింగ్‌లో హేమను కౌగిలించుకునే సీన్ కోసం ధర్మేంద్ర లైట్‌మెన్‌కు ఒక్కో టేక్‌కు రూ.2000 టిప్స్ ఇచ్చి దెబ్బలు పెంచేవారని అప్పటి గాసిప్ పత్రికలు రాసేసుకొచ్చాయి. పెళ్లి సమయం ఆసన్నమైంది కానీ ప్రకాశ్‌కౌర్ విడాకులు ఇవ్వడానికి ఒప్పుకోలేదు. హిందూ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం రెండో వివాహం అసాధ్యమని తెలిసి, ధర్మేంద్ర ఇస్లాం మతం స్వీకరించి 'దిలావర్ ఖాన్ దేవాన్'గా పేరు మార్చుకుని 1980లో హేమమాలినిని వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత హేమ ఇష్టం మేరకు తమిళ అయ్యంగార్ సంప్రదాయంలోనూ వివాహం నిరిపించుకున్నారట. ఈ నిర్ణయం మొదటి కుటుంబంలో తీవ్ర గాయం కలిగించింది. సన్నీ, బాబీలతో ధర్మేంద్ర సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రకాశ్ కౌర్ ఒక ఇంటర్వ్యూలో "ఆయన మంచి తండ్రి, కానీ నా బాధ ఎవరూ అర్థం చేసుకోలేదు" అని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ చరిత్రలో అత్యంత ధైర్యంగా, వివాదాస్పదంగా మిగిలిపోయిన ప్రేమకథగా ధర్మేంద్ర%–%హేమ జోడీ గుర్తుండిపోతుంది.



# ఆమె నవ్వు మధురమైన మంత్రం అంటున్న కుర్రకార్!

అందాన్ని నిర్వచించడం కష్టం .. నిదర్శనాలు చూపించడం కష్టం. ఎవరి అందం వారిది .. ప్రతి అందం వెనుక ఒక ప్రత్యేకత కనిపిస్తూనే ఉంటుంది. వెండితెరపై వెలిగిపోయిన కథానాయికలను తీసుకుంటే, కలువల్లాంటి కళ్లతో కొందరు, మధురమైన దరహాసంతో మరికొందరు మంత్రముగ్ధులను చేయడం కనిపిస్తుంది. అటు విశాలమైన కళ్లతో విన్యాసాలు చేయడంలోను, ఇటు మధురమైన నవ్వుతో మనసులు కొల్లగొట్టడంలోను ఇప్పుడు ఒక అమ్మాయి యూత్ కి కునుకు లేకుండా .. కుదురు లేకుండా చేస్తోంది. సొట్ట బుగ్గలతో యూత్ హృదయాలను హోల్ సేల్ గా దోచేస్తున్న ఆ బ్యూటీ పేరే తేజస్వీ రావు. రీసెంటుగా విడుదలైన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాలో తేజస్వినే కథానాయిక. ఈ సినిమా మంచి బజ్ తో బరిలోకి దిగడానికి కారణం ఈ సుందరినే అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తేజస్వి అంటేనే అసలైన అందం .. అచ్చమైన తెలుగుదనం అనేస్తున్నారు కుర్రాళ్లు. ఆమె అభిమానుల జాబితాలో చేరిపోవడానికి వాళ్లు ఎంతమాత్రం ఆలస్యం చేయడం లేదు. కథానాయికగా మొదటి సినిమాకే ఈ స్థాయి క్రేజ్ ను సొంతం చేసుకున్న తేజస్వీ, మున్ముందు మరింత జోరు చూపించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. గతంలో తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన హీరోయిన్లుగా అంజలి .. ఆనంది .. స్వాతిరెడ్డి .. ఈషా రెబ్బా .. వైష్ణవీ చైతన్య .. 'కోర్ట్' శ్రీదేవి కనిపిస్తారు. మొదటి ముగ్గురు కూడా టాలీవుడ్ లో కంటే కోలీవుడ్ లో ఎక్కువ క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. 'బేబీ' సినిమాతో వైష్ణవీ చైతన్య ఒక ఊపు ఊపేస్తే, 'కోర్ట్' సినిమాతో శ్రీదేవి ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో గోదావరి జిల్లాల నుంచి తేజస్వీ రంగంలోకి దిగింది. తెలంగాణ పిల్ల పాత్రలో, గుండె గోడలపై తన పోస్టర్లు వేసేసింది. చూస్తుంటే ఈ అందాల చందమామ హవా కొనసాగేలానే కనిపిస్తోంది మరి!

